

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

మంగళవారం, 14.04. 2026


## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో చీఫ్) ఏప్రిల్ 13.**
నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న స్వర్గీయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.సోమవారం రాత్రి కరీంనగర్ కోర్టు చౌరస్తాలో

2 లో



## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



**కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 13.**

జగిత్యాలలో ఈనెల 20న నిర్వహించే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని నిర్దేశం చేశారు. ఈ మేరకు ఆదివారం రాత్రి కరీంనగర్ లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ముఖ్యనాయకులతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ నియోజకవర్గం నుంచి ఎంత మందిని తరలించాలనే దానిపై ఆయన ఆయా నియోజకవర్గాల ఇన్ చార్జిలకు బాధ్యతలు అప్పగించారు. జన సమీకరణపై పలు సూచనలు చేశారు. మాజీ మంత్రి టీ జీవన్రెడ్డి చేరిక సందర్భంగా జగిత్యాలలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతున్నారని చెప్పారు. జగిత్యాల, చొప్పదండి, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని, కరీంనగర్ నియో జకవర్గం నుంచి 5 వేల మందిని, ఉమ్మడి జిల్లా పరిధిలోని మిగతా ఒక్కో నియోజకవర్గం నుంచి 3 వేల మందిని తరలించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆయా జిల్లాల పార్టీ అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ఒడితల సతీష్ కుమార్, పుట్ట మధూకర్,సుంకె రవిశంకర్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీన రసింహారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, మాజీ మేయర్ సర్దార్ రవీం దర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు

### అతివేగం , నిర్లక్ష్యం తోనే..

## రోడ్డు ప్రమాదాలు



- చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి
- బైక్ పై ఉన్నవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలి
- రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో చీఫ్) ఏప్రిల్ 13.**
ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో రెండో విడత అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని తిమ్మాపూర్ మండలంరామకృష్ణ కాలనీలో ప్రారంభించారు. ఈనెల 13 నుంచి 18 వరకు అరైవ్ - అలైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మొదటి రోజైన సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి

2 లో

## డంపింగ్ యార్డును తనిఖీ మేయర్

డంపింగ్ యార్డు పొగ, మంటలను అదుపు చేయాలని అధికారులకు ఆదేశం.
బయోమైనింగ్ ప్రక్రియను వేగవంతం చేసి డంపు యార్డు ప్రక్షాలన



**కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 13.**
నగర ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మా పాలకవర్గం పని చేస్తుందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో బుధవారం

2 లో

### అతివేగం , నిర్లక్ష్యం తోనే..

# రోడ్డు ప్రమాదాలు

మొదటిపేజీ తరువాయి

సత్యనారాయణ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మి కిరణ్, రవాణా శాఖ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు.అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించాలన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. క్షతగాత్రుల కోసం జీజీహెచ్ లో ట్రామా కేర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు.అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ మన జిల్లాలో అలుగునూరు చౌరస్తా నుంచి రేణిగుంట టోల్గేట్ వరకు హైవే పై ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎక్కువమంది ద్విచక్ర వాహనదారులు, పాదాచారులేనని.. ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ప్రమాదం గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి క్షతగాత్రులను ఆసుపత్రికి



తరలిస్తే రహవీర్ సింగ్ పథకం కింద 25 వేల బహుమతి అందిస్తామన్నారు. జిల్లాలో రహవీర్ సింగ్ కింద 33 ఆసుపత్రులు క్యాష్ లెస్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. క్షతగాత్రులకు రూ. లక్షన్నర వరకు ఏడు రోజులు వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు.బైక్ పై వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు. మన వాహనాన్ని సకాలంలో సర్వీస్ చేయించుకోవాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయేవారు ఎక్కువగా 20- 40 ఏళ్ల వారు, వృద్ధులే ఎక్కువ అని.. జాగ్రత్తగా రోడ్డు దాటాలన్నారు. సాయం చేసేందుకు రావడం లేదు ..రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు.. ప్రమాద బాధితులకు సాయం చేయకుండా ఫోటోలు , వీడియోలు తీస్తున్నారని.. ఈ పరిస్థితిలో మార్పు రావాలని సిపి పేర్కొన్నారు. సహాయం అందిస్తే ఒకరి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని సూచించారు.ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తామని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఏది ఆరంభశురత్వం మాదిరి చేయవద్దని .. నిరంతరం ని బంధనలు పాటించాలన్నారు.

లైసెన్స్ లేకుండా పిల్లల చేతికి బండ్లు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే.. ఆ కుటుంబం ఎన్నో కష్టాలు పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదం.. ధనవంతులు, పేదలు అని చూడదని, కొందరు మంత్రులు, సినీ నటుల కుమారులను రోడ్డు ప్రమాదం బలి తీసుకుందన్నారు. మనం బాధ్యతగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. తమ భర్తలకు తాగుడు మాన్పించాలని మహిళలకు సూచించారు. మద్యం సేవించి నడపడంతోనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనివాటి నివారణకు అరైవ్ – అలైవ్( ఇంటికి చేరండి సురక్షితంగా)ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారుతమ భర్తలకు తాగుడు మాన్పించాలని మహిళలకు సూచించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్దలను కోల్పోయిన ఇద్దరు మహిళలు తాము పడుతున్న కష్టాలను వివరించారు. తమలాంటి కష్టం ఎవరికి రావద్దని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత నిబంధనలు వివరించే పెన్ డ్రైవ్ ను సర్పంచ్ కి అందజేశారు. అంతకుముందు ర్యాలీ తీసి ప్రధాన కూడలి వద్ద రోడ్డు భద్రత ప్రతిజ్ఞ గ్రామస్తులతో చేయించారు.వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురికి హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, స్థానిక సర్పంచి గుజ్జుల శ్వేతా రెడ్డి ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ రోడ్డు రవాణా శాఖ, వివిధ శాఖల అధికారులు సర్పంచులు పలు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డును తనిఖీ చేసిన మేయర్

మొదటిపేజీ తరువాయి

రోజు బైపాస్ లో గల నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును అధికారులతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ సందర్శించారు. కొద్ది రోజులుగా డంపింగ్ యార్డ్ అంటుకొని మంటలు చెలరేగి పొగ, దుర్వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్న నేపథ్యంలో డంపింగ్ యార్డును తనిఖీ చేసి.పరిశీలించారు.వ్యాప్తిచెందే మంటలు, పొగను వాటర్ ట్యాంకర్ల ద్వారా 3 రోజుల్లో అదుపు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డంపు యార్డు లో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బయోమైనింగ్ వేగవంతం పై ఏజెన్సీ, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డంపింగ్ యార్డుకు ప్రతిరోజూ సుమారు 150 నుండి 180 మెట్రిక్ టన్నుల చెత్త చేరుతుండటంతో, పేరుకుపోయిన పాత వ్యర్థాలను త్వరగా తొలగించాలని ఆదేశించారు. బయోమైనింగ్ పనుల్లో జాప్యంపై అసహనం వ్యక్తం చేస్తూ.., నిర్దేశించిన గడువులోగా చెత్తను వేరుచేసి ప్రక్రియను వేగవంతం చేయాలని కాంట్రాక్ట్ ఏజెన్సీని హెచ్చరించారు.డంపింగ్ యార్డ్ ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. ఇటీవలే డంపు యార్డు ప్రక్షాలన కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రధాని నరేంద్ర మోడీ ని కలిసి నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. గత 40 ఏళ్లుగా డంపుయార్డు లో చెత్త పేరుకుపోయిందని చెత్త పూర్తి స్థాయిలో ప్రక్షాలన చేసేందుకు మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద అదనంగా ?2 కోట్లు నిధులను కేంద్రం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నగరాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి మేరకు డంపింగ్ యార్డ్ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు అవసరమైన పూర్తి సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మాసం గణేష్, చంద్ర, వసంత లక్ష్మీ భూమయ్య, నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు పరామర్శ

మెట్‌పల్లి, ఏప్రిల్ 13( విజన్ ఆంధ్ర):

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల నిత్య సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు సంతాపం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, సోమవారం డాక్టర్ రఘు, నల్ల వెంకట్ లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## పాషా, అజీమ్‌లకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మెట్ పల్లి ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)**

మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్‌ల తల్లి రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నందయ్య, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణరావు కలిసి పాషా, అజీమ్‌ల నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ఓదార్పు పలికారు.ఈ కార్యక్రమంలో అల్లూరి మహేందర్ రెడ్డి, అందే మారుతి, షేక్ మహ్మద్, దాసరి బాబు, అబ్దుల్ రజాక్, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరయ్యే ప్రజలు వివిధ సంఘాల నేతలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మహేశ్వర్ ఇన్చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడి తిరుపతిరావు కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ నరేందర్ తో పాటు పలువురు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎన్టీపీసీలో అత్యాధునిక ఫైర్ టెండర్ షురూ

**"సిఐఎస్ఎఫ్"లో చేరిన కొత్త అగ్నిమాపక వాహనం**

**ఈడి చందన్ కుమార్ సమంత**

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)

రామగుండం ఎన్టీపీసీ సిఐఎస్ఎఫ్ విభాగంలో అగ్నిమాపక సేవల బలోపేతానికి గాను సోమవారం నూతనంగా ఒక ఫైర్ టెండర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా విచ్చేసి సిఐఎస్ఎఫ్ యూనిట్ కమాండెంట్ నవనీత్ కౌర్ సమక్షంలో ఈ నూతన అగ్నిమాపక వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పరిశ్రమ ఆవరణలో అగ్ని ప్రమాదాల నివారణకు, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ ఆధునిక ఫైర్ టెండర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ప్లాంట్ భద్రతా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంలో భాగంగానే ఈ వాహనాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించేందుకు వీలు కల్పిస్తుందని వారు తెలిపారు. ఎన్టీపీసీ యాజమాన్యం తమ ఉద్యోగుల, ప్లాంట్ రక్షణ కోసం నిరంతరం అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటిస్తుందని ఈ చొరవ వారి అంకితభావానికి నిదర్శనమని అధికారులు వివరించారు. ఈ నూతన అగ్నిమాపక వాహనం రాకతో రామగుండం ఎన్టీపీసీ ప్రాంతంలో అగ్నిమాపక విభాగానికి మరింత చేవ చేకూరినట్లయింది. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్, ఎన్టీపీసీ ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 13.**

కరీంనగర్,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు,సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 229 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు

## వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి..

**జిల్లా వైద్యాధికారి డా. కే.ప్రమోద్ కుమార్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్-13(విజన్ ఆంధ్ర)**

జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వడదెబ్బ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, మరణాలను నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్య బయటకు వెళ్లకుండా ఉండాలని, బయటకు వెళ్లేటప్పుడు టోపీ/గొడుగు ఉపయోగించాలని తెలిపారు. తరచూ నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం వంటి సూచనలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన ఓఆర్ఎస్, మందులు మరియు ఇతర సదుపాయాలు సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. చిన్న చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తెలిపారు

# పెన్షన్ పెరగదు.. బతుకులు మారవు



- **సింగరేణి నాటి రిటైర్డ్ కార్మికుల ఆర్థిక గోసలి**
- **అత్యంత కష్ట కాలంలో పని చేసిన వారికి గుర్తింపు నిల్**
- **పని భారం ఎక్కువ ఉన్న భరించింది అప్పటి కార్మికులకు**

**పెన్షన్ పెంపుదలలో ఇంత వివక్ష.....**

- **సింగరేణి రిటైర్డ్ కార్మికుల కన్నీటి గాథ**
- **చెమట చిందించిన బతుకులకు**

**'చిల్లర' కష్టాలేనా?**

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)**


భూగర్భంలో ప్రాణాలకు తెగించి, చీకటి గదుల్లో వెలుగులు నింపిన చేతులు నేడు ఆకలితో వణుకుతున్నాయి. సింగరేణిని 'సిరుల తల్లి'గా మార్చిన నాటి కార్మికుల జీవితాలు నేడు చితికి పోతున్నాయి. పెరిగిన ధరలు, ముసిరిన రోగాల మధ్య వారి పెన్షన్ 'పైసా' కూడా పెరగక, బతుకు బండి భారంగా సాగుతోంది. నాడు చెమట చుక్క.. నేడు కన్నీటి చుక్కలినాడు యంత్రాలు లేని కాలంలో, కేవలం మనిషి శ్రమనే నమ్ముకుని, వేల అడుగుల లోతులో బొగ్గును వెలికితీసిన ఘనత నాటి రిటైర్డ్ కార్మికులది. పని భారం విపరీతంగా ఉన్నా, ప్రాణాలకు గ్యారెంటీ లేని పరిస్థితుల్లోనూ వెనుకాడకుండా పనిచేశారు. వారి కష్టం సింగరేణికి లాభాల పంట పండించింది కానీ, వారి రిటైర్మెంట్ జీవితంలో మాత్రం ఆ వెలుగులు నిండలేదు.

**పెన్షన్ పెరగదు.. బతుకులు మారవు**

నేడు చాలా మంది రిటైర్డ్ కార్మికులకు వస్తున్న పెన్షన్ కేవలం రూ500 నుండి రూ2000 మధ్యే ఉంటోంది. ఈ అరకొర సొమ్ముతో నేటి కాలంలో ఒక్క పూట గడవడమే కష్టంగా మారింది.

**వివక్ష ఎందుకు?**

కొత్తగా రిటైర్ అయ్యే వారికి వచ్చే సదుపాయాలు, పాత తరం కార్మికులకు అందకపోవడం వారిని మానసికంగా కుంగదీస్తోంది. కాలయాపనపెన్షన్ పెంపుదలపై ఎన్నో ఏళ్లుగా హామీలు వస్తున్నా, ఆచరణలో మాత్రం శూన్యం. కమిటీలు, చర్చల పేరుతో కాలం సాగదీయడమే తప్ప, వృద్ధాప్యంలో ఉన్న తమ గోడు వినేవారే లేరని వారు ఆవేదన చెందుతున్నారు."మేము బొగ్గు గనిలో పని చేసినప్పుడు సూర్యుడిని చూడలేదు.. ఇప్పుడు ముసలితనంలో సుఖాన్ని చూడలేకపోతున్నాం."




**ఒక విశ్రాంత కార్మికుడి ఆవేదన**

**గుర్తింపు నిల్.. గౌరవం నిల్**

అత్యంత కష్టకాలంలో సంస్థను అంటిపెట్టుకుని ఉన్నవారికి కనీస గుర్తింపు కూడా దక్కడం లేదు. ఆసుపత్రి ఖర్చులకే పెన్షన్ డబ్బులు సరిపోని దుస్థితి. వారసత్వ ఉద్యోగాల కోసం, కనీస పెన్షన్ పెంపు కోసం వారు చేస్తున్న పోరాటం అరణ్య రోదనగానే మిగిలిపోతోంది.

**సర్కారుకు వినిపించని గుండెకోత**

సింగరేణి లాభాల్లో వాటాలు పంచే ప్రభుత్వాలు, ఆ లాభాల కోసం తమ జీవితాలను ధారపోసిన ఈ పాతతరం కార్మికులను ఎందుకు విస్మరిస్తున్నాయి? పెన్షన్ పెరగక, బతుకులు మారక.. వారు కనుమూసే లోపలైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. వారు కోరుతున్నది విలాసవంతమైన జీవితం కాదు, కనీస ఆత్మగౌరవంతో కూడిన జీవనం.కార్మికుడి చెమట తడి ఆరకముందే కూలి ఇవ్వాలంటారు.. మరి జీవితాంతం కష్టపడ్డ వృద్ధ కార్మికుడికి న్యాయం ఎప్పుడు జరుగుతుంది?.

# ప్రజా సేవలు నిలిచిపోతే ప్రభుత్వ పతనం ఖాయం!!




- **మొద్దునిద్ర వీడండి.. లేదంటే గద్దె దించుతాం**
- **తహసీల్దార్ కార్యాలయం మూసివేత ఎమ్మెల్యే అసమర్థతనే**
- **సచివాలయం ముట్టడికి సిద్ధం..**
- **తక్షణమే కార్యాలయం తెరవాలి**
- **బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి**

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)**

రామగుండం తహసీల్దారు కార్యాలయాన్ని మూసివేసి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ప్రజా సేవలను తక్షణమే పునరుద్ధరించకపోతే ప్రభుత్వం పతనం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పాలనను గాలికి వదిలేసి ప్రజల అవసరాలను పట్టించుకోని ఈ వైఖరిని సహించేది లేదని, కార్యాలయం మూసివేత వల్ల వెనకబడిన వర్గాలు, రైతులు పడుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ఎమ్మెల్యే, ప్రభుత్వం స్పందించి కార్యాలయాన్ని తెరవకపోతే రామగుండం గడ్డపై ప్రజా ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని, వేలాది మందితో సచివాలయాన్ని ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ మొద్దునిద్ర వీడి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, లేనిపక్షంలో ఊరూరా ఉద్యమాలను ఉధృతం చేసి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు విశ్రమించేది లేదని కౌశిక హరి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని, అధికారులు, పాలకులు తమ బాధ్యతారాహిత్యాన్ని వీడకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరికలు జారీ చేశారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

మంగళవారం, 14.04. 2026

# శ్రీపాద రావు ఆశయ సాధనే లక్ష్యం



**ప్రజా నేత స్మరణలో రామగుండం**
**ఆశయమే స్ఫూర్తి.. సేవయే మార్గం**
**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**రామగుండం ప్రతినిధి:**
**ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి వేడుకలు గోదావరిఖనిలో స్మరణీయంగా సాగాయి. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీపాద రావు విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ నేతృత్వంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై, విగ్రహానికి పూలమాలలు వేసి నినదించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజాసేవలో శ్రీపాద రావు చేసిన విశేష కృషిని కొనియాడుతూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. శ్రీపాద రావు జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ అన్నదానానికి సామాన్య ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజా నాయకుడి పట్ల ఉన్న గౌరవంతో కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన బాటలోనే తాము నడుస్తామని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



**దరఖాస్తులను స్వీకరించిన**
**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి
ఏప్రిల్-13(విజన్ ఆంధ్ర)

ప్రజల నుంచి అందుతున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన ఎం.డి. ఖాసిం తన భూమి (సర్వే నెం.1211/2, 14 గుంటలు) ఆన్‌లైన్‌లో వేరే పేరుతో నమోదైందని, తిరిగి తన పేరుపై నమోదు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై తహసిల్దార్, ధర్మారం కు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య, వి.ఎస్.బి బ్రిక్స్ సంస్థ నుండి వస్తున్న దుమ్ము, ధూళి, బూడిద కారణంగా తన వ్యవసాయ భూమిలో పంటలకు నష్టం కలుగుతోందని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై తహసిల్దార్‌కు నివేదిక సమర్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూలపల్లి మండలం కుమ్మంకుంట గ్రామానికి చెందిన తమ్మననేని మధుకర్ యాదవ్, తనకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరగా, పీడీ హౌసింగ్‌కు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి పని చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మల్యాల మండల బీజేపీ కార్యవర్గం ఎన్నిక



**మల్యాల, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర):**

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం సోమవారం నాడు మండల నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించారు. పార్టీ బలోపేతమే ధ్యేయంగా అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఈ కమిటీని రూపొందించారు. ఉపాధ్యక్షులు: కోను శ్రీనివాస్, జి. గంగరాజు, ఓద్నాల మారుతి, గడ్డం గంగయ్య. ప్రధాన కార్యదర్శులు: పొన్నం సాయి కుమార్, పిల్లి రాజశేఖర్. కోశాధికారి: పల్నాటి మల్లేశం. కార్యదర్శులు: కట్ట జ్యోతి, వి. లత, బి. రమ్య, కె. చంద్రశేఖర్. మోర్చా అధ్యక్షులుగా గౌతం కుమార్ (బీజేవైఎం ), కటకం లత (మహిళా), కె. రమేష్ (ఓబీసీ ), కె. లక్ష్మారెడ్డి (కిసాన్), ఎస్. టైటస్ ( ఎస్ సి), సుల్తాన్ వెంకటేష్ ( ఎస్ టి ) నియ మితు లయ్యారు. వీరితో పాటు 32 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు

## ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్-13(విజన్ ఆంధ్ర)**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన “అరైవ్--అలైవ్” కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను సద్వినియోగం చేసుకుంటే ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులు మరియు ఇతర రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని, గత సంవత్సరం జిల్లాలో సుమారు 30 మంది బాధితులు ఈ సహాయం పొందినట్లు వెల్లడించారు. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటామనే అపోహలు ప్రజల్లో ఉన్నాయని, అలాంటి భయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి “రహవీర్” పథకం కింద రూ.25 వేల ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంట గోల్డెన్ అవర్‌గా పరిగణించబడుతుందని, ఈ సమయంలో తక్షణ వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించే విధానాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో పిల్లలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్, ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
మంగళవారం, 14.04. 2026



## నరసయ్య మృతిపై ఎమ్మెల్యే సంతాపం

**వేములవాడ ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర)**

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామం కొనాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సాయిని నరసయ్య గుండెపోటుతో మృతిచెందిన విషయం స్థానికంగా విషాదాన్ని నింపింది. సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రోండీ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్ నీలమ్మ, సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్, బింగి మహేష్, సాయిని అంజయ్య, వెదిరి రాజేశం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## సంకెపల్లిలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**వేములవాడ ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర)**

వేములవాడ అర్బన్ మండలం సంకెపెల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ రెడ్డవేని పరుశురాం గ్రామ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా గ్రామస్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం గ్రామ పోలీస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు భద్రతకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని ప్రజా పాలన ప్రగతిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

**మల్యాల, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ):**



మల్యాల అంగడి బజారులో పెరుగుతున్న ఎండల దృష్ట్యా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ బోట్ల జయప్రసాద్ ప్రారంభించారు. బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె. వినయ్, కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక అవగాహన

**మల్యాల, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర):**



జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో సోమవారం పోలీసు అధికారుల ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' అనే రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నీలం రవి ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి వాహన దారుడు బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను అలవాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి.ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ అవగాహన సదస్సులో సిఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్‌తో పాటు గ్రామ పంచాయతీ అధికారులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్.జి-1 ఏరియాలో అభివృద్ధి పనుల జాతర

**సాంకేతిక నైపుణ్యానికి ప్రతీక**
**మైనింగ్ మోడల్ ప్రదర్శన**
**జి.ఎం. లలిత్ కుమార్**



**రామగుండం ప్రతినిధి:**
**ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)**

రామగుండం ఏరియా-1 పరిధిలోని జి.డి.కె. నెం. 2, 2ఏ ఇంక్లైన్ గనులలో సోమవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ పాల్గొన్నారు. గని అధికారుల ఘన స్వాగతం మధ్య జిడికె 2 ఇంక్లైన్ వద్ద దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ సెమీ మెకానైజ్డ్ మైనింగ్ మోడల్ ప్రదర్శనను ఆవిష్కరించడంతో పాటు గని ప్రాంగణంలోని నూతన ఉద్యానవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జిడికె 2ఏ గనిలో కొత్తగా నిర్మించిన 4వ స్యాండ్ బంకర్ను ఆయన జాతికి అంకితం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన మరియు సాంకేతిక నైపుణ్యతను పెంచే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం. చంద్రశేఖర్, ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, పి.ఓ. రమేష్, వివిధ విభాగాల అధికారులు, యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారి భద్రత - జీవన భద్రత

**- ప్రాణం విలువ తెలుసుకుందాం**
**- సురక్షితంగా ఇంటికి చేరుదాం**
**- ఆర్టీసీ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ర్యాలీ**




**రామగుండం ప్రతినిధి:**
**ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా "ఆరైవ్ --- అలైవ్" నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు గోదావరిఖనిలో ఆర్టీసీ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో భారీ ర్యాలీని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం గోదావరిఖని డిపో నుండి ప్రారంభమైన ఈ యాత్ర బస్టాండ్ ప్రాంగణం, మున్సిపల్ ఆఫీస్, రాజేష్ సర్కిల్ మీదుగా తిరిగి డిపో వరకు సాగి, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎంవీఐ కె. సంతోష్ రెడ్డి, ఏఎంవీఐ ప్రదీప్ సాగర్, డిపో మేనేజర్ ఎం.నాగభూషణం, ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని, రహదారిపై ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన భద్రతా సూత్రాలను వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ కె. గీతాకృష్ణ, ఏఈ సంధ్యారాణి, ట్రాఫిక్ సూపర్ వైజర్ పి. లింగయ్యతో పాటు సుమారు 100 మంది సిబ్బంది ఈ ప్రదర్శనలో భాగస్వాములై విజయవంతం చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరిస్తూ, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ ద్వారానే ప్రాణాలను కాపాడుకోగలమని సందేశాన్ని ఇచ్చారు. ఈ వినూత్న అవగాహన యాత్ర గోదావరిఖని వీధుల్లో రోడ్డు భద్రతపై సరికొత్త స్ఫూర్తిని రగిలించింది

## వెలుగులు పంచే ముఖాల్లో ఆవేదన

**6వ రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్ల పోరాటం**



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)

రామగుండం విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె ఆరో రోజుకు చేరిన తరుణంలో, తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఆవేదనతో వారు చేస్తున్న పోరాటం అందరినీ కలిచివేస్తోంది. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న తమకు ఏపీ సెబ్ సర్వీస్ రూల్స్ అమలు చేసి కన్వర్షన్ కల్పించాలని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలకించాలని వారు కన్నీటి పర్యంతమవుతూ వేడుకుంటున్నారు. రామగుండం సర్కిల్ కార్యాలయం వద్ద జరుగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు గోమాస శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, ఐఎఫ్టీయూ నేతలు ఇప్ప కృష్ణ, ఈదునూరి నరేష్ తదితరులు ఆర్టిజన్ల గోడును విని వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. చెమటోడ్చి రాష్ట్రానికి వెలుగులు నింపే తమ జీవితాల్లో చీకట్లు ముసురుతున్నాయని, ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి తమను ఆదుకోవాలని ఆర్టిజన్లు ఈ సందర్భంగా దీనంగా విన్నవించారు. ఈ పోరాటంలో కొంకటి శ్రీనివాస్, వడ్డేపల్లి సురేష్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, బోరే శ్రీనివాస్, ధర్మ నాయక్, జనార్దన్, సదయ్య, మహేందర్, పవన్ కుమార్, ఆరెపల్లి గణేష్, ప్రవీణ్ వంటి అనేక మంది కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటారు

విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
మంగళవారం, 14.04. 2026

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య.

## బడిబాటలో ఆదర్శంగా నిలిచిన ఉప సర్పంచ్




**రాయికల్,ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర):**
బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎంపీపీఎస్ ఆలూరు ప్రాథమిక పాఠశాలలో గ్రామ ఉప సర్పంచ్ సల్ల మహేష్ తన ఇద్దరు కుమారులు స్నేహిత్ రెడ్డి (4వ తరగతి), తన్విష్ రెడ్డి (1వ తరగతి)లను ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకొని చేర్పించారు. ఈ చర్య గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ... అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య అందుతుందని, ఉప సర్పంచ్ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయమన్నారు. ఇతర తల్లిదండ్రులు కూడా ప్రైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్, ఉపాధ్యాయులు సునీత, సాయికృష్ణ, రమేష్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ లక్ష్మయ్య, విద్యాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చిలుక సంజీవ్, కార్యదర్శి నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ కార్యదర్శి రమ్యతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలకు పట్టంకట్టి పట్టాభిషేకం : మోదీ ప్రభుత్వం



**మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ లు చారిత్రక నిర్ణయం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ**

**కరీంనగర్(విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 13.**
.భారత దేశ రాజకీయాలలో మహిళా భాగా,స్వామ్యాన్ని పెంచే మహత్తర సంస్కరణకు సమయం ఆసన్నమైందని, దశాబ్దాల నిరీక్షణకు విముక్తి కల్పిస్తూ మహిళలకు పట్టం కట్టి పట్టాభిషేకం చేసే కార్యక్రమానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు , కార్పొరేటర్ చొప్పరి జయ శ్రీ అన్నారు. సోమ వారం కరీంనగర్ లోని పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో చొప్పరి జై శ్రీ మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ అధి నియం బిల్లును ఏప్రిల్ 16న పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. మహిళలకు 33 శాతం చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసు కుందన్నారు.గత కాంగ్రెస్ పార్టీ మహిళలను రాజకీయ అవసరాలకే వాడుకుందని, మహిళలకు కాంగ్రెస్ రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించడానికి ఏ నాడు ఆలోచన చేసిన పాపాన పోలేదన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ మహిళలకు చట్టసభల్లో హక్కులు కల్పించలేక పోయిందని , భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మాత్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టి ఒక నూతన ఒరవడికి మార్గం చూపిందన్నారు. దీంతో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం ఉందని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంతో చిత్తశుద్ధి తో పనిచేస్తుందన్నారు. దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కూడా కీలకంగా మారిందని , ఆదిశ లోనే మోడీ సర్కార్ దశాబ్ద కాలాలుగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని , చేతల ప్రభుత్వమని విశ్వాసం మహిళల్లోకి బలంగా వెళ్ళిందన్నారు. 2029 ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో, భారీ ఎత్తున చట్టసభలలో అవకాశం కల్పించాలనే సంకల్పంతో బిజెపి ప్రభుత్వం ముందు కొనసాగుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో శక్తివంతమైనప్పుడే అది సాధ్యమవుతుందని మోడీ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంద న్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల నిర్ణయం నిజంగా విప్లవాత్మక అడుగు, ఇది చట్టం మాత్రమే కాదు కోట్లాది ఆడబిడ్డల ఆకాంక్షల కు ప్రతిరూపం లాంటిదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కూడా ఈ చట్టంలో రిజర్వేషన్లు అమలయ్యేలా ఇది రూపకల్పన చేయబడిందని, ఈ చట్టంతో గ్రామీణ మహిళలకు కూడా ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యే అవకాశాన్ని అందిస్తుందన్నారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరంమహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడి విధంగా 12 కోట్లకు పైగా స్వచ్ఛ టాయిలెట్లు, 9 కోట్లకు పైగా ఉజ్వల ఎల్పిజి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆవాస్ యోజన ద్వారా మహిళల పేరు మీదుగా ఇల్లు రిజిస్ట్రేషన్లు, బేటి బచావో బేటి పడావో , ఖేలో ఇండియా లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని , 33 శాతం బిల్లు అమలుతో ప్రధాని మోదీ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని మహిళలంతా పార్టీలకతీతంగా కలిసి వచ్చి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతు తెలియజేయాలని , ఆ దిశలో ఏప్రిల్ 15న కరీంనగర్లో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకి అందరూ తరలి రావాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేశ శిల్ప, గొట్టిముక్కుల ఉమారాణి, పెద్దపల్లి శ్రీలేఖ, కర్రె పద్మ ఎన్నమ్ లక్ష్మి, దేవసాని సరస్వతి, పొన్నం లక్ష్మి, మామిడి చైతన్య తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ ఫలితాల్లో తేజస్ ప్రభంజనం..!

**కొత్తపల్లి, ఏప్రిల్ 13, విజన్ ఆంధ్ర :**
ఇంటర్మీడియట్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు తెలిపారు. కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్సీ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినదించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఏ.కార్తికేయ, బి.నివేదన్ 467, పి.సాయి చరణ్, బి.నితిన్ 466, బి సాయి తేజ ,కే. నంద కిషోర్ 465 మార్కులు సాధించారని తెలిపారు. సిఇసిలో వి. శ్రీ చేతన్ 483, ఎం. వంశీ నాయక్ 478, వరుణ్ తేజ 475 సాధించగా బైపిసిలో పి. ఆదిత్యా నాయక్ 426 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇక ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో శ్రీ వర్ధన్ 993 సాధించగా మరో ముగ్గురికి 990 ఆపై మార్కులు వచ్చాయన్నారు. సిఇసి లో బి. రామ్ చరణ్ 972 మరో ఇద్దరికీ 969, 968 వచ్చినట్లు తెలిపారు. బైపీసీ లో ఆర్. జగన్ 954 మార్కులు సాధించారన్నారు. ఇక జూన్ లో జరిగే ఆర్మీ, నేవి నోటిఫికేషన్ లో తేజస్ విద్యార్థులు అత్యధిక ఉద్యోగాలు సాధించే విదంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోచింగ్ కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి ఏర్పాట్లకు సిద్ధం



**విజన్ ఆంధ్ర, జమ్మికుంట.( ఏప్రిల్ 13).**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాలకవర్గ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజున మోత్కులగూడెం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తో పాటు పాలకవర్గం సభ్యులు దళిత సంఘాల నేతలు పెద్ద మొత్తంలో వేడుకలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 10 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి సాయంత్రం ఐదు గంటలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా భారీ సభను నిర్వహించి రాజ్యాంగ నిర్మాత గొప్పతనాన్ని చాటే విధంగా ఏర్పాటు చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. కావున ఉమ్మడి జమ్మికుంట మండలంలోని దళిత సంఘాల నాయకులతో పాటు వివిధ వర్గాలకు చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ పెద్ద మొత్తంలో పాల్గొని ఆ సభను విజయవంతం చేయాలని కోరారు

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**రాయికల్,ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర):**
మండలంలోని భూపతిపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు స్నేహ, గాయత్రి కలిసి మొత్తం 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 21 మందిని కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రికి శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు. రిఫర్ చేసిన వారికి మంగళవారం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ప్రతిమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, మార్కెటింగ్ సిబ్బంది ప్రకాష్ రావు, శ్యామల, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, గ్రామీణ వైద్యులు జలంధర్, ప్రసాద్, వార్డు సభ్యులు రాము, కొమురయ్య, శేఖర్, గంగారెడ్డి పాల్గొన్నారు



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- రుద్రంగి ఎస్సై మోతిరాం నాయక్

**రుద్రంగి, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ):**
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతనని రుద్రంగి ఎస్ఐ మొతిరాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన రోడ్డు భద్రత ( ఖతీతీఱజవ ఖశ్రీఱజవ )కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా, జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్.. అలైవ్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే అత్యధికంగా ప్రాణనష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడటం వంటి పొరపాట్లు ప్రాణాంతకంగా మారుతున్నాయని హెచ్చరించారు. ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు ప్రతి గ్రామంలో 'గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు' ఏర్పాటు చేశామని, ఇవి స్థానిక సమస్యలైన రోడ్డు గుంతలు, అడ్డంకులు, సరిగా లేని మలుపులను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాయని అన్నారు. ఈ కమిటీలలో యువత, విద్యార్థులు భాగస్వాములై ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగా నరసయ్య, కొమిరే శంకర్, తరె లింగం, గంధం మనోజ్, దయ్యాల శ్రీను, పుదారి మహిపాల్, అంబటి శ్రీనివాస్, పొన్నూరీ శ్రీనివాస్, ద్యావల దిలీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ముడుపుల లెక్కింపు.. రూ. 1.69 లక్షల ఆదాయం!

**మల్యాల, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర):**



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న జయంతి ఉత్సవాలను పుర స్కరించుకుని హనుమాన్ దీక్షా స్వాములు భక్తితో సమర్పించిన ముడుపులను సోమ౦ ారం ఆలయ అధికారులు లెక్కించారు.?శ్రీ లలిత సేవ ట్రస్ట్ సభ్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో మొత్తం రూ. 1,69,069-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో హరిహరనాథ్, పర్యవేక్షకులు సునీల్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి, కపిందర్ మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

## మెట్ లను తీసేసి ఫీల్డ్ అసిస్టెంట్ ని చేర్చాలని నిరసన

ముత్తారం, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర)



ముత్తారం మండలం పోతారం గ్రామంలో 100 రోజుల ఉపాధి పనులపై గతంలో జరిగిన అవ కతవకలపై మరోసారి చర్చ మొదలైంది.ఈ అంశంపై ఇప్పటికే కలెక్టర్ మరియు ఎంపీడీవోలకు వినతి పత్రాలు సమర్పించిన గ్రామస్తులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించి మేటిలతో పనులు కొనసాగిస్తున్నారని పనులకు వెల్లిన కూలీలను తిరిగి పంపించారని సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అదే పనులను మళ్లీ కొనసాగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో గ్రామస్తులు,కూలీలు మేటీలు వద్దని నిరసన చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు వెలికితీయాలని స్థానికులు,గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూలీలు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తాం



రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మంథని ఏప్రిల్-13(విజన్ ఆంధ్ర)**
స్వర్గీయ శ్రీపాదరావు ఆశయ సాధనలో శక్తి వంచన లేకుండా పనిచేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ స్పీకర్ దివంగత నేత శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా సోమవారం మంథనిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీపాదరావు విగ్రహావిష్కరణకు తనను ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. అజాత శత్రువుగా పేరుగాంచిన శ్రీపాదరావు ఆకస్మిక ఘటనలో మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఎవరికి కష్టం వచ్చినా "నేనున్నాను" అంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన నేతగా శ్రీపాదరావును గుర్తు చేశారు. మారుమూల గ్రామంలో జన్మించిన ఆయన ధన్వాడ సర్పంచ్‌గా, మంథని సమితి అధ్యక్షుడిగా, అనంతరం మంథని ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారని చెప్పారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించి ఆ పదవికి గౌరవం తెచ్చిన నాయకుడని మంత్రి కొనియాడారు. ఆయన రాజకీయ వారసుడిగా శ్రీధర్ బాబు రాష్ట్రంతో పాటు జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.తనలాంటి సాధారణ కాంగ్రెస్ కార్యకర్తకు కేబినెట్‌లో స్థానం కల్పించిన గొప్ప నాయకుడు శ్రీధర్ బాబేనని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన సహకారంతోనే రాష్ట్ర బడ్జెట్‌లో తన శాఖకు రూ.17 వేల కోట్లు కేటాయింపులు సాధ్యమయ్యాయని తెలిపారు.ఎన్నికల సమయంలో ధర్మపురి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నాటికి ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ కేంద్రం, సబ్ ట్రెజరీ కార్యాలయం వంటి మౌలిక వసతుల ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు వర్ధంతి సేవలకు నిదర్శనం

## లబ్ధిదారులకు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కళ్ళద్దాల పంపిణీ

**ముత్తారం,ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర)**



మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు ముత్తారం మండలంలో విశేష స్పందన పొందాయి.ఈ నెల 3, 4 తేదీల్లో ముత్తారం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వేలాది మంది ప్రజలు లబ్ధి పొందగా,అందులో ఎంపికైన వారికి సోమవారం కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ముత్తారంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై కేశనపల్లి గ్రామంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో కళ్లజోడు అవసరమైన వారు,అలాగే కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసుకున్న మొత్తం 1300 మందికి కళ్లజోళ్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవా తత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.కంటి వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం విశేషం.ముఖ్యంగా వృద్ధులు, పేద కుటుంబాలకు చెందిన వారు ఈ శిబిరం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందారు.కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఇది వరంగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,రామగుండం మేయర్ మహంకాళి స్వామి, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, సర్పంచులు,యూత్ నాయకులు,వైద్యులు,సేవా సంస్థల ప్రతినిధులు,మండల ప్రజలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



**విజన్ ఆంధ్ర :గురుమామిడి:(ఏప్రిల్ 13)**
పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.సోమవారం చిగురుమామిడి మండలం లంబాడిపల్లే గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు చామంతుల లచ్చవ్వ గృహప్రవేశం కార్యక్రమంలో చైర్మన్ తిరుపతిరెడ్డి,సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పార్టీలకు అతీతంగా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ లబ్ధిదారులు యుద్ధ ప్రాతిపదికన తమ ఇండ్లను పూర్తిచేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అర్హులైన పేదలకు రెండో విడతలో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని,పేదలు ఎవరు ఆధర్యపడవద్దని తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు.గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు సర్పంచ్ సంపత్ రెడ్డి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతీరులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఇందిరమ్మ లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,వార్డు సభ్యులు జెట్టి సంపత్,జీల స్రవంతి,నాగెల్లి కళావతి, చందపోయిన శ్రీలత,మంద లచ్చయ్య,గ్రామస్తులు కర్ర అశోక్ రెడ్డి,పింగిలి సంపత్ రెడ్డి,అనుమల్ల రాజిరెడ్డి,కాటం సంజీవరెడ్డి,నందికొండ మల్లారెడ్డి, నక్క పెద్ద ఓదెలు,కయ్యం లక్ష్మయ్య,చిమ్మని నాగరాజు, చందబోయిన పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన తోపుల దీక్షిత

**-- బైపీసీలో 974 మార్కులతో అగ్రస్థానం**

**విజన్ ఆంధ్ర ముస్తాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన విద్యార్థిని తోపుల దీక్షిత ఇంటర్మీడియట్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచి బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ విజయంతో ఆమె కుటుంబంతో పాటు మండలానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.దీక్షిత సాధించిన ఈ అద్భుత ఫలితాలపై కాలేజీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె కృషి, పట్టుదల, నియమ నిష్ఠలే ఈ విజయానికి ప్రధాన కారణమని అభినందించారు. అలాగే తల్లిదండ్రులు ఆమెపై గర్వం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత



ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు కూడా దీక్షితను అభినందిస్తూ, ఆమె సాధించిన ఫలితం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని దీక్షిత మరోసారి నిరూపించిందని తెలిపారు.ఈ సందర్భంగా దీక్షిత మాట్లాడుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి బలం అని, భవిష్యత్తులో వైద్య విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని తన లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపింది

# కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్‌లో క్రీడాకారులకు రాగి జావా పంపిణీ

**విజన్ ఆంధ్ర ముస్తాబాద్**
గూడెం గ్రామంలో భీమ్ సేనా మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ మరియు వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు రాగి జావాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం క్రీడాకారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, క్రీడాకారులు శారీరకంగా దృఢంగా ఉండేందుకు పోషకాహారం ఎంతో అవసరమని, రాగి జావా ఆరోగ్యానికి మేలు చేసే పౌష్టికాహారమని తెలిపారు.క్రీడలతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు ఈ ఏర్పాటుపై ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు అవసరమైన సమయంలో పోషకాహారం అందించినందుకు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యకర జీవనశైలికి దోహదపడతాయని పేర్కొన్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం



**కోనరావుపేట ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర):**
ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరచి అత్యుత్తమ మార్కులు సాధించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మల్యాల హేమ ను సోమవారం గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ మరియు పాలకవర్గం శాలువాతో ఘనంగా సత్కరించారు. మర్రిపల్లి లోని కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసించిన హేమ 440 మార్కులకు గాను 431 మార్కులను సాధించింది. దీంతో గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## సింగిల్ ఫేజ్ డీటీఆర్‌ల ప్రారంభం



**విజన్ ఆంధ్ర ముస్తాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు సింగిల్ ఫేజ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు (డీటీఆర్‌లు) ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైతి దుర్గవ్వ నవీన్, ఉప సర్పంచ్ కనకవ్వ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలను తగ్గించేందుకు మరియు రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బద్ద రాములు, చిర్ర మహేష్, కొమ్మెట రాజు, కొమ్మెట రాజలింగయ్య, మంజుల దేవయ్య, కొండం విష్ణు, టీ తిరుపతి, గోక దివ్య స్వామి, అలాగే రైతులు, గ్రామస్తులు మరియు సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్- ఆలైవ్ కార్యక్రమం



**మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) :**
జగిత్యాల జిల్లా ఎస్.పి, ఐ.పీ.ఎస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్– ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి పాటించవలసిన నియమాల గురించి, ట్రాఫిక్ నియమాల గురించి పోస్టర్ ఆవిష్కరించి, ప్రజలచే రోడ్డు నియమాల గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం కొండాపూర్, రంగాపూర్ రోడ్డు మధ్యలో గల గుంతలను పూడ్చి, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, తాగి వాహనాలు నడపడం వల్ల, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకపోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ బాధ్యత వహించాలని తెలపడం జరిగింది. కార్యక్రమంలో ఆర్‌డబి ఏఈ యశ్వంత్, ఆర్.ఐ రమేష్, జి.పి.ఓ సువర్ణ, పంచాయతీ సెక్రెటరీ ఇసాక్, కొండాపూర్ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.